వినాశనకాలం కంటే కూడా చాలా బాధాకరంగా ఉంటుంది. అందువలన సత్యంగా అవ్వండి, స్వచ్ఛంగా అవ్వండి. బాప్‌దాదాకి ఇప్పుడు కూడా దయ వస్తుంది అందువలన రోజూ మీ రాజ్యసభ పెట్టుకోండి. కచేరి పెట్టుకోండి. పరిశీలించుకోవటం ద్వారా పరివర్తన అయిపోతారు.

**ఈవిధంగా స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన చేసే సదా రాజ్యాధికారులకి, సదా ఆత్మీయత మరియు దయాభావం యొక్క వృత్తి కలిగినవారికి, విశ్వంలో సదా సుఖమయ, శాంతిమయ వాయుమండలాన్ని తయారుచేసేవారికి, భ్రమించే ఆత్మలకు లైట్‌హౌస్, మైట్‌హౌస్ అయ్యేవారికి, దృఢ సంకల్పం చేసేవారికి, పాత ప్రపంచం యొక్క ఆకర్షణకి దూరంగా ఉండే వారికి, ఇటువంటి శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## మధువన నివాసీయుల విశేషత .... 9-2-80

ఈరోజు విశేషంగా మధువన నివాసీ భాగ్యశాలీ ఆత్మలను కలుసుకోవటానికి వచ్చారు. మదువన నివాసీయుల మహిమ ఈ రోజు వరకూ భక్తులు కూడా పాడుతున్నారు మరియు బ్రాహ్మణులు పాడుతున్నారు. ఎందుకంటే మధువన భూమికి మహిమ ఉంది కనుక ఆ భూమిలో ఉండేవారికి కూడా స్వతహాగానే మహిమ ఉంటుంది. మధువన నివాసీయులకి డ్రామానుసారంగా అన్ని విషయాలలో విశేష అవకాశం లభించింది. బాప్‌దాదా యొక్క చరిత్ర భూమి, కర్మ భూమి అయినందువలన ఈ స్థానం యొక్క ప్రభావం స్థితిపై పడుతుంది. ఈ విధంగా స్వ స్థితిలో శ్రేష్టను తీసుకువచ్చే స్థానం లేదా తీవ్ర పురుషార్థిగా తయారుచేసే స్థానం. అందువలన మధువన నివాసీయులకి విశేష అవకాశం. మనసుని విశ్వకళ్యాణకారి వృత్తిలో, శక్తిశాలిగా తయారు చేసే కేంద్రం అంటే విశ్వ సేవకి ముఖ్య కేంద్రం మధువనం. మధువనానికి వచ్చే అతిథులకి మనసా, వాచా,కర్మణా సేవలతో పాటూ ఆత్మిక అవ్యక్త వాతావరణం తయారు చేసే సేవకి కూడా విశేష అవకాశం ఉంది. మధువనం వారిని చూసి సర్వాత్మలూ సహజంగానే అనుసరించటం నేర్చుకుంటారు. ఎలాగైతే మధువనం బేహద్‌యో అలాగే మధువన నివాసీయులకి కూడా బేహద్ సేవకి అవకాశం ఉంది. మీ యొక్క కర్మ ప్రాలబ్ధం యొక్క లెక్కతో ప్రతీ ఆత్మకీ కర్మనుసరించి ఫలం లభించే తీరుతుంది. కానీ ఎంతమంది ఆత్మలు వచ్చినా కానీ వారి సేవ జరగాలి మరియు వారు తృప్తి అవ్వాలి. అప్పుడు ఆ సర్వాత్మల సంతుష్టత యొక్క వాటా ఆతిధ్యం ఇచ్చిన మధువన నివాసీయులకి లభిస్తుంది. ఇంట్లో కూర్చునే సేవ వాటాలు జమా అవుతున్నాయంంటే విశేషతయే కదా! మరియు మధువనం వారికి ప్రత్యక్ష ఫలం లభించటంలో కూడా విశేషత. భవిష్య ఫలం అయితే తయరవుతూ ఉంది. మధువన నివాసీయులకి ఇంకా అదనపు విశేష సహాయం లభిస్తుంది. బాప్‌దాదా పాలన యొక్క అయితే లభిస్తుంది. కానీ సాకార రూపంలో నిమిత్తమైన శ్రేష్టాత్మల యొక్క పాలన కూడా లభిస్తుంది. అంటే డబల్ పాలన యొక్క సహాయం లభిస్తుంది. మరియు అన్నీ తయారైన సాధనాలు లభిస్తాయి. ఇలా శ్రేష్ట భాగ్యశాలులు అయిన మీరు మీ యొక్క శ్రేష్ట భాగ్యాన్ని తెలుసుకుని సేవకి నిమిత్తంగా అయ్యి నడుస్తున్నారా? ఎలాగైతే కర్మణా సేవలో అలసిపోని సేవాధారులు అనే సర్టిఫికెట్ ఇచ్చి వెళ్తున్నారో అలాగే తీవ్ర పురుషార్థి, నిరంతర సహయోగి స్థితి యొక్క సర్టిఫికెట్ కూడా ఇస్తున్నారా? రెండు సర్టిఫికెట్‌లూ వెనువెంట లభించాలి. అప్పుడు

Created by Universal Document Converter

యజ్ఞం యొక్క సమాప్తి సమీపంగా వచ్చినట్లు. అందరూ మంచిగా శ్రమ చేసారు. రాత్రి పగలు సేవలో ఎవరైతే తమ తనువు, మనస్సు మరియు శక్తుల ఖజానాను ఉపయోగించారో అటువంటి పిల్లలకి బాప్‌దాదా కూడా శుభాకాంక్షలు ఇస్తున్నారు. త్యాగం చేసిన వారికి స్వతహాగానే భాగ్యం సహజ సంతోషం రూపంలో మరియు తేలికతనం యొక్క అనుభూతి రూపంలో ఆ సమయంలోనే లభిస్తూ ఉంటుంది. ఈ గుర్తు ద్వారా ప్రతీ ఒక్కరూ స్వయం యొక్క ఫలితాన్ని పరిశీలించుకోవచ్చు – ఎంత సమయం త్యాగిగా మరియు నిష్కామ భావంతో, నిమిత్త భావంతో ఉన్నారో! లేక మధ్యమధ్యలో ఏదైనా భావం కలిసిందా అనేది తెలుసుకోండి. పరిశీలించుకోండి మరియు ఇక ముందు కోసం పరివర్తన చేసుకోవాలి. ఇదే వృద్ధి కళ యొక్క విశేష పురుషార్ధం. రెండవ విషయం : ఒక విశేష గుణం అందరికీ సదా మరియు సహజంగా ధారణ చేయాలి. అది మన నిజ గుణంలా మారిపోవాలి. ఎప్పుడైతే అది నిజ గుణంగా అయిపోతుందో అప్పుడు ప్రయత్నం చేయవలసిన పని లేదు. స్వతహా జీవితంగా అది తయారయిపోతుంది. ఆ విశేష గుణం ఏమిటంటే ఒకరు ఇంకొకరి బలహీనతలను ధారణ చేయకండి. వర్ణన చేయకండి. వర్ణన చేస్తే అదే వాతావరణం వ్యాపిస్తుంది. ఒకవేళ ఎవరైనా వినిపిస్తున్నా కానీ ఇంకొకరు శుభ భావనతో దానిని తొలగించండి. వీరు చెప్పారు. కానీ నేను అనలేదు అనకండి, కానీ మీరు విన్నది అయితే నిజమే కదా! చెప్పిన వారికి తయారవుతుంది (పాపం), విన్నవారికి తయారవుతుంది. కానీ శాతంలో తేడా ఉంటుంది. కానీ తయారవుతుంది కదా? వ్యర్ధ చింతన లేదా బలహీన విషయాలు రాకూడదు. జరిగిపోయిన విషయాలను దయా హృదయులుగా అయ్యి ఇముడ్చుకోండి. ఇముడ్చుకుని శుభ భావనతో ఆ ఆత్మ కోసం మనసా సేవ చేస్తూ ఉండండి. ఎప్పుడైతే పంచతత్వాల పట్ల కూడా మీకు శుభభావన ఉంటుంది. కానీ వారు సహయోగీ బ్రాహ్మణాత్మలు. వారు సంస్కారాలకి వశమై వ్యతిరేకంగా మాట్లాడినా, చేసినా, వింటున్నా కానీ మీరు ఆ ఒక్కరిని పరివర్తన చేయండి. ఒకరి నుండి రెండవ వారికి రెండవ వారి నుండి మూడవ వారికి, ఇలా వ్యర్ధ విషయాలు యొక్క మాలని దీపమాలలా తయారు చేయకూడదు. ఈ గుణం ధారణ చేయండి. ఎవరిదీ వినకూడదు. వినిపించకూడదు. కానీ ఇముడ్చుకోవాలి. సహయోగి అయ్యి మనస్సు ద్వారా లేదా వాణీ ద్వారా వారిని కూడా ముందుకి తీసుకువెళ్ళాలి. లేకపోతే ఏమి అవుతుంది. ఒకరు తమ మిత్రుడితో మరలా వారు మూడవ వారితో, మూడవ వారు నాలుగవ వారితో ...ఇలా వ్యర్ధ విషయాల మాల పెరిగిపోయి నాలుగు వైపులా వ్యాపిస్తుంది. అందువలన ఈ విషయాలపై ధ్యాస పెట్టండి. మంచిది. మధువన పాండవుల యొక్క ఐక్యతకి కూడా విశేషత ఉంది. సీజన్ అంతా నిర్విఘ్నంగా నడుస్తుంది. అంటే నిర్విఘ్న భవ! అనే వరదానిగా అయిపోయారు. సేవాసఫలతలో అందరూ పాస్ అయిపోయారు. సేవ చేయటం లేదు కానీ ఫలం తింటున్నారు. సర్వ బ్రాహ్మణ పరివారం యొక్క ఆశీర్వాదాలకు అధికారిగా అవ్వటం అంటే ఫలం తిన్నారా లేక సేవ చేసారా?

Created by Universal Document Converter